ఆదివాసుల ఆందోళన

నోటికి నల్లగుడ్డలు కట్టుకుని ఆదిలాబాద్‌లో ర్యాలీ తీస్తున్న ఆదివాసులు

ఆదిలాబాద్, సెప్టెంబర్ 12(నమస్తే తెలంగాణ) : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ ఘటన నేపథ్యంలో ఆదివాసులు గురువారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఆదిలాబాద్‌తోపాటు ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి మండల కేంద్రాల్లో నిరసన తెలిపారు. డీఎస్పీలు, పోలీసు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా 1950 తర్వాత జైనూర్‌కు వలస వచ్చిన ముస్లింలను ఏజెన్సీ ప్రాంతం నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. ఆదివాసుల అక్రమ అరెస్టులను ఆపాలని కోరారు.

పెన్‌గంగలో గుర్తు తెలియని మృతదేహం

జైనథ్, సెప్టెంబర్ 12 : జైనథ్ మండల సరిహద్దులోని డొల్లార సమీపంలోని పెన్‌గంగానదిలో గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని మృతదేహం నదిలో కొట్టుకవచ్చింది. మృతదేహంపై తెల్లని దుస్తులు ఉన్నాయి. నాలుగు రోజుల క్రితం వరదలో కొట్టుకవచ్చి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఎస్ఐ వీ.పురుషోత్తం శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

గడ్డెన్నవాగు ప్రాజెక్టులో ..

భైంసా, సెప్టెంబర్, 12 : భైంసా గడ్డెన్నవాగు ప్రాజెక్టులో గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు (40) ఉంటుందని, నల్లరంగు ప్యాంటు, లేత గులాబీ చొక్కా ధరించి ఉన్నాడన్నారు. ఎవరివకైనా ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

బేల, సెప్టెంబర్ 12 : బేల మండలంలోని దహెగాంవ్ గ్రామంలో పేకాడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రాధిక తెలిపారు. దహెగాంలో పేకాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం పేకాట స్థావరంపై దాడి చేయగా ముగ్గురిని పట్టుకోగా మరో నలుగురు పారిపోయారు. పట్టుబడ వారి నుంచి రూ.9160 నగదు స్వా నం చేసుకొని కేసు పెట్టినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

గుడిహత్నూర్,సెప్టెంబరు12:గుడిహత్నూర్ మండలంలోని సీతాగోంది సమీపంలో వాగాపూర్ క్రాసింగ్ వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ఆదిలాబాద్ నుంచి ఇంద్రవెల్లి వెపు లూనాపై (మోపెడ్) మారుతిరావ్, ఆత్రం జ్ఞానేశ్వర్, స్కూ టీపై లేతుబాయి వీరు ఒకరి వెనుక ఒకరు వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీ కొన్నది. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. క్షతగాత్రులు ఇంద్రవెళ్లి మం డలం ఎందా రామాగూడకు చెందిన వారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు.

ఆర్టీసీ బస్సును ఢీకొని..

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 12: మండలంలోని కుమ్మరితండా వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తండ్ర గ్రామానికి చెందిన పున్నేరావు కుమ్మరితండా ప్రధాన రహదారిపై వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ఢీకొనడంతో మెడపై తీవ్ర గ్రాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు ఫోన్ చేయడం అక్కడికి చేరుకున్న అంబులెన్స్ క్షతగాత్రుడిని ప్రథమ చికిత్సలందించి, మెరుగైన వైద్యం కోసం రిమ్స్ దవాఖానకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ శంకర్, ఫైలట్ ధరంసింగ్ ఉన్నారు.

మహిళ అదృశ్యం

ఎదులాపురం, సెప్టెంబర్ 12 : జిల్లాకేంద్రంలోని విద్యానగర్‌కు చెందిన 27 సంవత్సరాల మహిళ అదృశ్యమైనట్లు సీఐ సీహెచ్ కరుణాకర్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ముథుట్ ఫైనాన్స్‌కు వెళ్తున్నానని చెప్పి మళ్లీ ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు స్నేహితులు, బంధువుల ఇండ్ల వద్ద గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. ఆమె సోదరుడు ఇచ్చినా ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ మధన్ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నేరడిగొండ,సెప్టెంబర్ 12 : మండలంలోని ఈస్పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గంగాసింగ్ తల్లి ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ గురువారం పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లె నానక్‌సింగ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జాదవ్ రమేశ్, సవాయిరాం, జాదవ్ వసంత్, జాదవ్ గణేష్, ప్రతాప్‌సింగ్, సుజిల్ తదితరులు ఉన్నారు.

సేవాలాల్ ఆలయ నిర్మాణ నిధులు వచ్చేలా చూడాలి

బోథ్, సెప్టెంబర్ 12 : మండలంలోని సూర్యనగర్ గ్రామంలో నిర్మించిన సేవాలాల్ మహరాజ్ మందిరం నిర్మాణానికి సంబంధించిన రావాల్సిన నిధులు వెంటనే వచ్చేలా చూడాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. నేరడిగొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డీ.గుండెరావ్, బీ.రమేశ్, విఠల్, జే.గోపిచంద్, పవార్ శ్యాంరావ్, జాదవ్ శ్రీనివాస్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ జడ్పీ చైర్మన్ పరామర్శ

నార్నూర్,సెప్టెంబర్12 : మండలంలోని మలంగి గ్రామంలో నిర్వహించిన తెర్వీ(పెద్దకర్మ)కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ గురువారం పాల్గొన్నారు. జాదవ్ బిక్కు చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేశ్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, రాథోడ్ విష్ణు, రాథోడ్ మధుకర్, నాయకులు పవార్ దేవిదాస్,జాదవ్ రెడ్డినాయక్, గులాబ్ మహరాజ్ తదితరులున్నారు.

మత్తు పానియాలకు దూరంగా ఉండాలి

ఉట్నూర్, సెప్టెంబర్ 12 : విద్యార్థులు మత్తు పానియాలకు దూరంగా ఉండాలని బ్రహ్మకుమారీలు సిస్టర్లు మనీషా, పుష్పా, శ్రేష్ట అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ పథకం నషా ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన కల్పించారు. మత్తు పానియాలు తాగి జీవితాలను అర్ధంతరంగా నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, అధ్యపకులు శ్రీనివాస్, సువర్ణ, శ్రీలత, గణేశ్, వినోత్, తిరుపతి, సుజాత, కిశోర్, మల్లేశ్, శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

బోథ్, సెప్టెంబర్ 12 : రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని తహసీల్దార్ సుభాష్ చందర్ అన్నారు. గురువారం తహసీల్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. అర్హులందరికీ రేషన్ బియ్యం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ జాదవ్ రామారావ్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ఖానాపూర్, సెప్టెంబర్ 12: కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్రజాస్వామిక వ్యవహారంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌషిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడాన్ని జిల్లా రైతుబంధు సమితి మాజీ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్ గురువారం తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్‌రెడ్డి అండతోనే కౌషిక్‌రెడ్డి ఇంటిపై దాడి జరిగిందని ఆరోపించారు. ఈ దాడికి పాల్పడిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అనుచరులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

కొర్టికల్ గ్రామంలో దాడి

- ఇద్దరికి తీవ్రగాయాలు
- 18 మందిపై కేసు

నేరడిగొండ, సెప్టెంబర్ 12 : మండలంలోని కొర్టికల్ మథురతండాలో బుధవారం రాత్రి జరిగిన దాడి కేసులో 18 మందిపై కేసు నమోదు చేసినట్లు నేరడిగొండ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. దాడి చేయడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడడంతో దవాఖానలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. బాధితుడి అన్న తిత్రే సురేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు వివరాలిలా ఉన్నాయి. బుధవారం రాత్రి కొర్టికల్ మథురతండాలో అందరూ గణేశ్ నిమజ్జనంలో పాల్గొన్నారు. ఊరేగింపులో ఘర్షణ ఏర్పడి, సమసిపోయింది. అనంతరం పాతకక్షలను మనసులో పెట్టుకొని అదే రాత్రి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణసింగ్, ఆయన బంధువులు 20 మంది కలిసి అదే గ్రామానికి చెందిన తిత్రే మేర్‌సింగ్ పై దాడి చేయగా అడ్డుకో బోయిన తండ్రి కపూర్‌సింగ్, మేర్‌సింగ్ పై కర్రలు, బ్యాట్‌లు, రాడ్‌లతో దాడి చేయడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే స్థానికులు నిర్మల్ దవాఖానకు తరలించారు.

భవనం పై నుంచి దూకి యువకుడి ఆత్మహత్య

బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 12 : బజార్‌హత్నూర్ మండల కేంద్రానికి చెందిన యువకుడు గువాడే గజేంధర్(24) బుధవారం హైదరాబాద్‌లోని శ్రీసాయి లాడ్జి భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గువాడే మాధవ్, ఏసుబాయి కుమారుడు హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలోని శ్రీసాయి లాడ్జీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం లాడ్జీ నాలుగవ అంతస్తుపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో తండ్రి మాధవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారని కుటుంబ సభ్యులు అన్నారు.గాంధీ దవాఖానలో పోస్టుమార్టం అనంతరం గజేందర్ మృతదేహం గురువారం గ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

ముథోల్, సెప్టెంబర్, 12 : గణేశ్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని ఎస్పీ జానకీ షర్మిల అన్నారు. గురువారం ముథోల్‌లో గణేశ్ నిమజ్జన శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. అనంతరం రామ్‌మందిరం ఆలయంలో సార్వజనిక్ వినాయకుడి వద్ద ఏఎస్పీ అవినాష్ కుమార్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులు శోభాయాత్రలో మద్యం తాగవద్దని సూచించారు. నిమజ్జనోత్సవానికి 200 పోలీసు సిబ్బందిని కేటాయించినట్లు వెల్లడించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎస్పీకి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈమె వెంట ఏఎస్పీ అవినాష్ కుమార్, సీఐ మల్లేశ్, ఎస్ఐ సాయికిరణ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రోళ్ల రమేశ్, గౌరవ అధ్యక్షుడు సుదర్శన్, బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు తాటివార్ రమేశ్ తదితరులు ఉన్నారు.

నైతిక విలువలను పెంపొందించుకోవాలి

భైంసా, సెప్టెంబర్ 12 : విద్యార్థులు నైతిక విలువలను పెంపొందించుకోవాలని ఏఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని నర్సింహ కల్యాణ మండపంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు పలు రకాల ప్రతిభా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాజారెడ్డి, ఉత్సవ సమితి అధ్యక్షుడు కాశీనాథ్, కపిల్ సిందే, డా. రామ కృష్ణాగౌడ్, డా. నగేశ్, తూమోల్ల దత్తు, వెంకటేశ్, రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

గణేశుడి వద్ద పూజలు చేస్తున్న నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

దిలావర్‌పూర్ సెప్టెంబర్ 12 :గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి సూచించారు. గురువారం దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామాల్లో గణేశ్ నిమజ్జనం సందర్భంగా గణేశ్ ఉత్సవ సమితి సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనుమతి లేకుండా డీజేలను పెట్టరాదని, పెద్ద భక్తులు పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురిచేయ్యవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ గ్రామీణ సీఐ రామకృష్ణ, ఎస్ఐ రాజేశ్వర్‌గౌడ్, పోలీసులు యువజన సంఘల సభ్యులు పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా జరగాలి

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 12 : గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరుగాలని డీఎస్పీ నాగేందర్ గౌడ్ అన్నారు. నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా గురువారం గంగన్నపేట్ చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ మొగిలి, ఎస్ఐ మనోహర్, హిందూ ఉత్సాహక కమిటీ అధ్యక్షుడు కొండేరి రమేశ్, సభ్యులు ముత్యాల సంజీవ్‌రెడ్డి, లింగా గౌడ్, బింగి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా నిర్వహించుకోవాలి

ఖానాపూర్, సెప్టెంబర్ 12: ఈ నెల 17న గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని పట్టణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, సీఐ సైదారావు గణేశ్ మండపాల నిర్వాహకులకు సూచించారు. గురువారం పట్టణంలోని వాసవీమాత ఆలయంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా యువత మద్యం, గంజాయి తాగి శోభాయాత్రలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ సమావేశానికి హిందూ ఉత్సవ సమితి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎస్ఐ లింబాద్రి, విద్యుత్‌శాఖ అధికారులు, పలు గణేశ్ మండపాల నిర్వాహకులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రూట్ మ్యాప్ పరిశీలన.. ఖానాపూర్ పట్టణంలో జరుగబోయే గణేశ్ నిమజ్జన శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను గురువారం పలుశాఖల అధికారులు, మున్సిపల్ చైర్మన్‌తో కలిసి పరిశీలించారు. గోదావరి వద్ద నిమజ్జన ప్రదేశంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

సీతారాం ఏచూరి మృతికి సంతాపం

మృతికి సంతాపంగా పార్టీ జెండాను అవనతం చేస్తున్న నాయకులు

ఎదులాపురం,సెప్టెంబర్ 12: సీపీఎం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి జిల్లా కమిటీ సంతాపం ప్రకటించింది. గురువారం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనల మల్లేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు తొడసం భీంరావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.మంజుల నాయకులు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మరణం తీరని లోటు

సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి మరణం పీడీత, తాడిత వర్గాల పోరాటాలకు, ప్రజా ఉద్యమాలకి తీరని లోటు అని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ తెలిపారు. నమ్మిన సిద్ధాంతానికి చివరివరకు కట్టుబడి కార్యదీక్షతో ఉద్యమాలకి ఊపిరి పోసిన ఏచూరి గారికి ఉద్యమ జోహార్లు అర్పిస్తున్నామని తెలిపారు.

పుస్తక పఠన ఆసక్తిని పెంచేలా పుస్తక ప్రదర్శన

ఎదులాపురం, సెప్టెంబర్ 12 : విద్యార్థుల్లో పుస్తక పఠన ఆసక్తిని పెంచేలా పుస్తక ప్రదర్శన, విక్రయాలు ఉపయోగపడుతాయని సీబీఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం సీబీఆర్ స్కూల్‌లో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వివేక జాగృతి కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శన, విక్రయాలు చేపట్టారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పుస్తకాలను చూస్తూ వాటిని కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జీవన్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ జ్యోతి రెడ్డి, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు ఆరె భూమన్న, కోశాధికారి నల్ల కోటేశ్వరరావ్, సభ్యులు హన్మాండ్లు, ఉదయ్, ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

బాలుడికి ఆర్థిక చేయూత

భీంపూర్, సెప్టెంబర్12: భీంపూర్ మండలం ధనోరా బడిలో 1వ తరగతి విద్యార్థి పాముకాటుకు గురై ఆదిలాబాద్‌లోని ఒక దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ బాలుడికి గురువారం సామాజికవేత్త ముడుపు మౌనీష్‌రెడ్డి రూ.5 వేల నగదు అందజేశారు. ఆయనతో శ్రావణ్, ప్రవీణ్‌రెడ్డి తదితరులున్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

తాంసి, సెప్టెంబర్ 12 : దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన అన్నారు. గురువారం మండలంలోని పొన్నారి ప్రాథమిక పాఠశాలలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇటీవల డెంగ్యూ కేసులు నమోదు కావడంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఈడీ డైమలాజిస్ట్ అశోక్, సూపర్‌వైజర్ తులసీరాం, ఏఎన్ఎం లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ నగేశ్, ఆశ కార్యకర్త జ్యోతి, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ నిబంధనలు పాటించాలి : డీఎల్పీవో

కుంటాల, సెప్టెంబర్ 12 : మండలంలోని ఆయా గ్రామాల్లో గతంలో లేఅవుట్‌లు, ప్లాట్లు క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న లే అవుట్లు, ప్లాట్లలో ఫీల్డ్ వెరిఫికేషన్ నేపథ్యంలో గురువారం భైంసా డివిజన్ డీఎల్పీవో సుదర్శన్ కుంటాలలో జరుగుతున్న వెరిఫికేషన్‌ను పరిశీలించారు. వివిధ స్థాయిల్లో అన్ని పరిశీలించిన తర్వాతే అనుమతులిస్తామని ఎల్ఆర్ఎస్-2020 నిబంధనలు పాటించాలన్నారు. ఆయన వెంట ఎంపీవో అబ్దుల్ రహీం, కార్యదర్శి రాజబాపు, కారోబారి దీలిప్ ఉన్నారు.

లేఅవుట్ల క్రమబద్ధీకరణ ప్రారంభం

కుభీర్, సెప్టెంబర్ 12 : లేఅవుట్ క్రమబద్ధీకరణ కోసం గత కేసీఆర్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ 2020 (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం)ని తీసుకురాగా అప్పుడు సుమారు మండలంలో 670 మంది ఇందుకోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల రేవంత్‌రెడ్డి సర్కారు క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో గురువారం ఎల్ఆర్ఎస్ టీం ఆర్ఐ నిర్మల, ఇరిగేషన్ ఏఈ రమేశ్ మండలంలోని పల్సి, పల్సి తండా గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న పలువురి ప్లాట్లను పరిశీలించి కొలతలు వేసి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేసి క్రమబద్ధీకరించారు. ఇందుకోసం రూ.10 వేల నుంచి 12వేల వరకు అవుతున్నదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పల్సిలో 47 మంది ఉండగా అందులో ఒకరిది తండాలో ముగ్గురికి సంబంధించినవి క్రమబద్ధీకరణ జరిగినట్లు తెలిపారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

లస్మన్నను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

జైనథ్, సెప్టెంబర్ 12 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న మద్ది లస్మన్న ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును అందుకున్నారు. గురువారం జైనథ్ ఉన్నత పాఠశాలలో ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ డిదేవన్న, ఎంపీటీసీ కే.సుదర్శన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిప్పల్‌కోటి హత్యకేసులో వీడిన మిస్టరీ

నిందితుల అరెస్టు చేసిన మహారాష్ట్ర పోలీసులు

భీంపూర్, సెప్టెంబర్12: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం పిప్పల్‌కోటికి చెందిన జానకొండ నారాయణ హత్యకేసులో మిస్టరీని మహారాష్ట్ర పోలీసులు ఛేదించారు. ఈ మేరకు పిప్పల్‌కోటికి చెందిన ఇద్దరిని గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మహారాష్ట్ర మాండ్వి స్టేషన్ సీఐ షేక్ గఫార్, ఎస్ఐ అమూల్ మస్కీలు వెల్లడించిన వివరాలు.. ఈ నెల 5న నారాయణ సరుకులు తెస్తానని భార్య విజయలక్ష్మికి చెప్పి ఆదిలాబాద్ వెళ్తానని బయలు దేరాడు. రెండు రోజులైనఇంటికి రాకపోవడంతో భార్య ఈ నెల 7 న భీంపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. భీంపూర్ ఎస్ఐ కలీం దీన్ని మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. ఇదిలా ఉంటే మహారాష్ట్ర పింపల్‌గావ్ అడవిలో కాలిపోయిన స్థితిలో గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం చేసుకున్న మాండ్వి పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాలతో దర్యాప్తు ప్రారంభించారు. భీంపూర్ పీఎస్ పరిధిలో నారాయణ మిస్సింగ్ తెలుసుకుని పిప్పల్‌కోటి నుంచి కుటుంబ సభ్యులను పిలిపించారు. మృతదేహం చేతికి ఉన్న రాఖీ , కాలికి ఉన్న రాడ్(పోస్టుమార్టం నివేదిక)ను బట్టి అది తన భర్త మృతదేహం అని భార్య తెలిపింది. దీంతో పిప్పల్‌కోటి వచ్చిన కిన్వట్ డీఎస్పీ , మాండ్వి సీఐ, ఎస్, క్రైంబ్రాంచి పోలీసులు రెండు రోజులు లోతుగా విచారణ చేపట్టారు. అనుమానితులను అదుపులోకి తీసుకోగా విచారణలో నేరం అంగీకరించారు. ఈ నెల 5 న పిప్పల్‌కోటికి చెందిన మార్సెట్టి వినోద్, మరో వ్యక్తి దేవన్నతో కలిసి మోటార్ సైకిల్‌పై నారాయణను నమ్మించి తలమడుగు మండలం సుంకిడి తీసుకెళ్లారు. అక్కడ మద్యం తాగించి పింపల్‌గావ్ అడవిలో మళ్లీ మద్యం తాగించారు. అడవిలో నారాయణను నెట్టివేయగా బండరాళ్లపై పడి రక్తస్రావమై స్పృహ కోల్పోయాడు. అప్పుడు వినోద్ , దేవన్నలు చాకులతో నారాయణను పొడిచారు. శవాన్ని గుర్తుపట్టకుండా పెట్రోల్ పోసి తగుల బెట్టారు. వర్షం పడడంతో పూర్తిగా కాలలేదు. నారాయణ భార్యతో వినోద్‌కు ఉన్న వివాహేతర సంబంధమే దీనికి కారణం అని వెల్లడయింది. పోలీసులు 103, 238 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వీరిని అరెస్ట్ చేశారు. ఇద్దరినీ రిమాండ్ పంపారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

- ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

ఎదులాపురం, సెప్టెంబర్ 12 : జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం సూచించారు. అండర్ 14, 16, 18, 20 బాలబాలికల జిల్లా స్థాయి అథ్లెటిక్ ఎంపిక పోటీలను ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించారు. దీనికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని రాష్ట్ర స్థాయికి ఎంపికై అక్కడ ప్రతిభ కనబర్చాలన్నారు. జిల్లా ఎస్పీ గౌష్ ఆలం మాట్లాడుతూ ఆటలతోనే మానసిక, శారీరక దారుఢ్యం పెరుగుతుందని, పోటీల్లో గెలుపుతో పాటు క్రీడా స్ఫూర్తి కూడా ఉండాలన్నారు. గెలిచిన వారు గర్వపడకుండా తమలోని నైపుణ్యాలతో మరిన్ని పతకాలు, మెడల్స్ సాధించి జిల్లాకు పేరు సాధించాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19, 20 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొంటారని అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి రాజేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ సూర్యప్రకాశ్, పేట సంఘం ప్రతినిధులు స్వామి, కోచ్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జెండాఊపి పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ గౌష్ ఆలం

హెడ్ కానిస్టేబుల్ మృతికి సంతాపం..

ఇంద్రవెల్లి, సెప్టెంబర్12 : ఇంద్రవెల్లి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే హెడ్ కానిస్టేబుల్ ప్రకాశ్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం గుండె